నమస్తే తెలంగాణ | www.ntnews.com

## ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి



- ప్రధాని మోదీకి ఎంపీ నామా లేఖ

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నందమూరి తారకరామారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించాలని ప్రధాని మోదీని బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత, ఎంపీ నామనాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రధానికి ప్రత్యేకంగా లేఖ రాశారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రదానం చేయటమే మనం ఆయనకు అందించే సముచిత నివాళి అని తెలిపారు. భారతీయ సినిమా రంగంతో పాటు దేశంలోని సామాజిక-రాజకీయరంగాల్లో విశిష్ట సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని వెల్లడించారు. 15వ లోక్‌సభలో పార్లమెంట్‌హౌస్‌లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపనలో తానే ప్రత్యేక చొరవ తీసుకున్నానని గుర్తు చేశారు. ఎన్టీఆర్‌కు భారతరత్నను ప్రదానం చేయటం ద్వారా దేశానికి ఆయన చేసిన అమూల్యమైన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని లేఖలో నామా పేర్కొన్నారు.

## శివలింగంపై నిజాం శాసనం



హైదరాబాద్, మార్చి 11(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే మార్గంలోని అటవీ ప్రాంతంలో నిజాం కాలంనాటి శాసనం బయటపడింది. అమ్రాబాద్ మండలం కోల్లంపెంట గ్రామ సమీపంలోని శివలింగంపై ఫార్సీ భాషలో చెక్కిన నాటి శాసనాన్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం కనుగొన్నది. హైదరాబాద్ ఎనిమిదో నిజాం నవాబు ముకరం ఉద్దౌలా బహదూర్ కొలువులోని జైన్‌చంద్ర అనే సుంకం అధికారి 1932 ఏప్రిల్ 9న దీనిని చెక్కించినట్టు చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ వెల్లడించారు. అక్కడి బంజరు భూమిలో మొక్కలు నాటించడం గురించి ఈ శివలింగంపై శాసనం చెక్కినట్టు ఆయన చెప్పారు. అదే లింగంపై తెలుగులో కూడా శాసనాలు చెక్కినట్టు పేర్కొన్నారు.

## నాగరాజు సురేంద్రకు కేంద్ర సాహిత్య అవార్డు

- 'గాలిబ్ నాటి కాలం' పుస్తక అనువాద రచనకు పురస్కారం
- 'ఎలనాగ' పేరుతో రచనలు



నాగరాజు సురేంద్ర

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, మార్చి 11 : కరీంనగర్ జిల్లా రచయితకు అనువాద రచనల్లో కేంద్ర సాహిత్య అవార్డు వరించింది. కేంద్ర సాహిత్య అకాడమీ 2023 సంవత్సరానికి అనువాద బహుమతి కోసం 24 పుస్తకాలను ఎంపిక చేసింది. అధ్యక్షుడు శ్రీ మాధవ్ కౌశిక్ అధ్యక్షతన న్యూఢిల్లీలోని రవీంద్ర భవన్‌లో సోమవారం సమావేశమైన సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఈ పుస్తకాల ఎంపికను ఆమోదించింది. అందులో కరీంనగర్ జిల్లాకు చెందిన డాక్టర్ నాగరాజు సురేంద్ర 'ఎలనాగ' పేరిట 2017లో అనువాదం చేసిన 'గాలిబ్ నాటి కాలం' నవలకు పురస్కారం వరించింది. ఈ మేరకు కేంద్ర సాహిత్య అకాడమీ బాధ్యులు సోమవారం ఆయనకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. కాగా, ఈ నవల ఇంగ్లిష్‌లో 'గాలిబ్ : ది మ్యాన్ ది టైమ్స్ బయోగ్రఫీ' పేరిట పవన్ కే వర్మ రచించగా, నాగరాజు సురేంద్ర తెలుగులో 'గాలిబ్ నాటి కాలం' పేరుతో అనువదించారు. కాగా రచయితకు ఈ అవార్డుతోపాటు రూ.50 వేల నగదు, ఒక రాగి ఫలకాన్ని అందించనున్నారు. కాగా నాగరాజు సురేంద్ర కరీంనగర్ జిల్లా ఎలగందుల గ్రామంలో 1953లో జన్మించారు. 1980 నుంచి 1986 వరకు నైజీరియాలోని ప్రభుత్వ దవాఖానల్లో, ఆ తర్వాత 1989 నుంచి 2012 వరకు ఆంధ్రప్రదేశ్ వైద్య విధానపరిషత్‌లో పని చేసి, రాష్ట్రస్థాయి అధికారిగా ఉద్యోగ విరమణ చేశారు. హైస్కూల్లో ఉన్నప్పటినుంచే రచనలు చేయడం మొదలు పెట్టారు.

- **దళితబంధు నిధులు విడుదల చేయాలి**




*రెండో విడత దళితబంధు నిధులను వెంటనే విడుదల చేసి గ్రౌండింగైన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని, ఈ మేరకు క్యాబినెట్ సమావేశంలో స్పష్టమైన ప్రకటన చేయాలని దళితబంధు సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేశ్, కన్వీనర్ చిట్టిమల్ల సమ్మయ్య ఆధ్వర్యంలో గన్‌పార్క్ వద్ద దళితబంధు లబ్ధిదారులతో కలిసి ధర్నాకు దిగారు. -హైదరాబాద్*

## 15 మందితో స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (టీఎస్‌పీసీబీ)ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 15 మంది సభ్యులతో ఏర్పాటుచేసిన ఈ బోర్డులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా, బోర్డు కార్యదర్శి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఏ వాణీప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో ఐదుగురు ఎక్స్‌అఫీషియో సభ్యులు, ముగ్గురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఆరుగురు ఇతర రంగాలకు చెందిన సభ్యులు ఉన్నారు. అటవీ శాఖ, పురపాలకశాఖ, వైద్య ఆరోగ్యశాఖల ముఖ్య కార్యదర్శులు, పరిశ్రమలశాఖ కమిషనర్, రవాణా శాఖ కమిషనర్లు ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉంటారు. మేడ్చల్ జెడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, నిజామాబాద్ కార్పొరేటర్ మహమ్మద్ హరూన్‌ఖాన్, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ కామర్స్-ఇండస్ట్రీస్ ట్రేడ్ అధ్యక్షుడు మీలా జయదేవ్, జేఎన్టీయూ ఎన్విరాన్‌మెంట్ సైన్స్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, ఇండియన్ ఫార్మర్స్ కన్సార్టియం రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి సభ్యులుగా, స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ, స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీలనూ ఎక్స్‌అఫీషియో సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

## నేడు హైదరాబాద్‌కు అమిత్ షా

- త్వరలో ప్రధాని మూడు రోజుల పర్యటన?

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం హైదరాబాద్‌కు రానున్నారు. మధ్యాహ్నం 1:30 గంటలకు ఆయన బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి సికింద్రాబాద్ సిఖ్ విలేజ్‌లోని ఇంపీరియల్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న సోషల్ మీడియా వారియర్ల సమావేశానికి హాజరుకానున్నారు. ఆ తర్వాత ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న విజయ సంకల్ప సమ్మేళనంలో పాల్గొంటారు. సాయంత్రం పబ్లిక్ గార్డెన్స్‌లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో జరిగే సమావేశానికి హాజరవుతారు. అనంతరం ఆయన తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నారు. కాగా.. ఇటీవలే తెలంగాణలో పర్యటించిన ప్రధాని మరోసారి తెలంగాణ పర్యటనకు రానున్నట్టు సమాచారం. ఈ నెల 15, 16, 17 తేదీల్లో ఆయన రాష్ట్రంలో పర్యటిస్తారని సమాచారం.

## సైదిరెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వొద్దు

- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నల్లగొండ నేతల ఫిర్యాదు

హైదరాబాద్, మార్చి 11 (నమస్తే తెలంగాణ): నల్లగొండ ఎంపీ టికెట్‌ను శానంపూడి సైదిరెడ్డికి ఇవ్వొద్దని నల్లగొండ జిల్లాకు చెందిన పలువురు బీజేపీ నేతలు పార్టీ రాష్ట్ర నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కిసాన్‌సెల్ మాజీ అధ్యక్షుడు గోలి మధుసూదన్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, గార్లపాటి జితేందర్, తంగిడి మనోహర్‌రెడ్డి తదితరులు సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీ ఎదుట తమ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడిపోవడమేకాకుండా, రాత్రికి రాత్రే పార్టీ మారిన నేతకు టికెట్ ఇవ్వడం సరికాదని చెప్పారు. బండి సంజయ్ గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నల్లగొండ పర్యటనకు వెళ్తే ఆయన కాన్వాయ్‌పై సైదిరెడ్డి రాళ్లదాడి చేయించారని ఆరోపించారు.

## వేతనాల కోసం భోజన కార్మికుల ధర్నా

మంచిర్యాల అర్బన్/నిర్మల్ టౌన్, మార్చి 11 : పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి రాజేశ్వరి, దాగం రాజారాం మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సకాలంలో బిల్లులు రాకపోవడంతో ఇటు పాఠశాలలో భోజనం వండి పెట్టలేక, అటు కుటుంబాన్ని పోషించుకోలేక అష్టకష్టాలు పడుతున్నారని మండిపడ్డారు.



# Format-C7

(for political parties to publish in the newspapers, social media platforms & website of the Party)

Information regarding individuals with pending criminal case, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individual without criminal antecedents could not be selected as candidates.

(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no.2192 in WP(C) no. 536 of 2011)

| | |
|---|---|
| Name of Political Party: | **BHARAT RASHTRA SAMITHI** |
| *Name of the Election: | **BYE- ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE COUNCIL FROM MAHABUBNAGAR LOCAL AUTHORITIES' CONSTITUENCY -2024** |
| Name of the State/~~UT~~: | **TELANGANA** |
| **(1)** Name of the Constituency- | **MAHABUBNAGAR LOCAL AUTHORITIES'** |
| **Name of the Candidate -** | **NAVEEN KUMAR REDDY** |

| Sl. No. | | | |
|---|---|---|---|
| 1 | Criminal antecedents | | |
| | a. | Nature of the Offences | 1.U/S 504 and 506 Insult intended to provoke criminal breach of peace, Criminal intimidation<br>2.U/S 141,448,323,147 r/w149 IPC Assembly of 5 or more people is considered as unlawful assembly, House trespass voluntarily causing hurt, rioting, if an member of an unlawful assembly<br>3.U/S 307,504 r/w 34 IPC and 3(i)(r)(s), 3(v) SC ST POA Act Attempt to murder, insult intended to provoke breach of peace and SC/ST POA Act.<br>4.U/S 447 504,506 r/w 3(i)(r)(f) of SC/ST POA Act. Criminal trespass, Criminal intimidation, Special Act of SC/ST<br>5.U/S 447 427 Criminal trespass, damage<br>6.U/S 447,427 506 r/w 34 IPC<br>Criminal trespass Mischeif Criminal intimidation<br>7.U/S 447,427,506 IPC Criminal trespass damage<br>8. U/S 447,427 r/w 34 IPC and Section 3(1)(f) of SC/ST POA Act Criminal trespass, mischief, Special Act of SC/ST<br>9.U/S 107 Cr.P.C. Security for keeping the peace in other cases, likely to commit breach of peach or public tranquility.<br>10.U/S 447,427,IPC3(1)(f)(g) of SC/ST POA Act Criminal trespass criminal intimidation, SC/ST Special Act<br>11. U/S 419,420,468,471,342 and 506 r/w 34 IPC Cheating by person, cheating, Forgery for the purpose of cheating using as genuine a forged document which is known to be fored wrongfully confine any person, criminal intimidation.<br>12.U/S 341,506 r/w 34 IPC and section 3 of SC/ST POA Act Cheating, Criminal intimidation, SC/ST POA Act<br>13.U/S 420,447,323,506 r/w 34 IPC Cheating, Criminal trespass, voluntarily causing hurt, criminal intimidation.<br>14.U/S 420, 506 r/w 34 IPC and 386 IPC Cheating, criminal trespass criminal intimidation extortion by putting a person in a fear of death or grievous hurt<br>15.U/S 420,506 r/w 34 IPC Cheating Criminal intimidation<br>16.U/S 447, 341,427,506 r/w 34 IPC Criminal trespass, wrongfully restraining any person mischief<br>17.U/S 420,506 r/w 34 IPC and section 3(1)(f)(g) of SC/ST POA Act Cheating-Criminal trespass criminal intimidation, SC/ST Special Act<br>18.U/S 420,506 r/w 34 IPC Cheating-Criminal Intimidation<br>19.U/S 420,506 r/w 34 IPC and Section 3(1)(f)(g) of SC/ST POA Act Cheating, Criminal trespass criminal intimidation, SC/ST Special Act.<br>20.U/S 420,506 r/w 14 IPC and section3(1)(f)(g) of SC/ST POA Act Cheating,criminal trespass, criminal intimidation SC/ST Special Act<br>21.U/s 420IPC Cheating<br>22.U/S 341,506 r/w 34 IPC Wrongfully restraining any person, criminal intimidation mischief<br>23.U/S 420,447,506 IPC Cheating, Criminal trespass Criminal intimidation<br>24.U/S. 341,506 IPC Wrongfully restraining any person, criminal intimidation<br>25.U/S 341,427, 506 r/w 34 IPC Wrongfully restraining any person, criminal intimidation mischief<br>26. U/S 341,506 r/w 34 IPC Wrongfully restraining any person, criminal intimidation<br>27.U/S 420 IPC Cheating<br>28.U/S 447,427,504,506 r/w 109 IPC Criminal trespass, mischief, insult intended to provoke breach of the peace, criminal intimidation<br>29.U/S 447,323,506 r/w 34 IPC Mischief, voluntarily causing hurt, criminal intimidation<br>30. U/S 447,427 IPC Criminal trespass mischief. |
| | b. | Case No. | 1.Crime No:164/2024 PS Nandigama, Ranga Reddy District<br>2.Crime No:151/2023 PS Nandigama, Ranga Reddy District<br>3. Crime No:116/2022 PS Nandigama, Ranga Reddy District<br>4.Crime No:242/2021 PS Nandigama, Ranga Reddy District<br>5.Crime No:226/2021 PS Nandigama, Ranga Reddy District<br>6.Crime No:97/2021 PS Nandigama, Ranga Reddy District<br>7.Crime No:177/2020 PS Nandigama, Ranga Reddy District<br>8.Crime No:148/2020 PS Nandigama, Ranga Reddy District<br>9.Crime No:79/2019 PS Nandigama, Ranga Reddy District<br>10.Crime No:17/2019 PS Nandigama, Ranga Reddy District<br>11.Crime No:382/2017 PS Nandigama, Ranga Reddy District<br>12.Crime No:320/2017 PS Nandigama, Ranga Reddy District<br>13.Crime No:319/2017 PS Nandigama, Ranga Reddy District<br>14.Crime No:281/2017 PS Nandigama, Ranga Reddy District<br>15.Crime No:280/2017 PS Nandigama, Ranga Reddy District<br>16.Crime No:279/2017 PS Nandigama, Ranga Reddy District<br>17.Crime No:256/2017 PS Nandigama, Ranga Reddy District<br>18.Crime No:254/2017 PS Nandigama, Ranga Reddy District<br>19.Crime No:253/2017 PS Nandigama, Ranga Reddy District<br>20. Crime No:252/2017 PS Nandigama, Ranga Reddy District<br>21.Crime No:249/2017 PS Nandigama, Ranga Reddy District<br>22.Crime No:248/2017 PS Nandigama, Ranga Reddy District<br>23.Crime No:246/2017 PS Nandigama, Ranga Reddy District<br>24.Crime No:245/2017 PS Nandigama, Ranga Reddy District<br>25.Crime No:244/2017 PS Nandigama, Ranga Reddy District<br>26.Crime No:243/2017 PS Nandigama, Ranga Reddy District<br>27. Crime No:232/2017 PS Nandigama, Ranga Reddy District<br>28.Crime No:103/2016 PS Kothur now at PS Nandigama, Ranga Reddy District<br>29.Crime No:50/2016 PS Kothur now at PS Nandigama, Ranga Reddy District<br>30.128/2012 PS Kothur now at PS Nandigama, Ranga Reddy District |
| | c. | Name of the Court | 1.Hon'ble Prl.J.F.C.M Shadnagar<br>2. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>3. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>4. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>5. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>6. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>7. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>8. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>9. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>10. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>11. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>12. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>13. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>14. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>15. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>16. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>17. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>18. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>19. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>20. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>21. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>22. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>23. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>24. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>25. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>26. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>27. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>28. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>29. Hon'ble Prl.J.F.C.M. Shadnagar<br>30. Hon'ble Prl.J.F.C.M. Shadnagar |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | **-NO-** |
| | e. | Date of conviction, if any | **-Not Applicable-** |
| | f. | Details of punishment undergone, if any | **-Not Applicable-** |
| | g. | Any other information required to be given | **-NO-** |
| 2 | The reasons for the selection of the candidate selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at polls (not more than 100 words). | | The competent body of the BRS party which is invested with the responsibility of selecting the candidate for the Bye- elections to Telangana Legislative Council from Mahabubnagar Local Authorities' constituency has gone into the merits and demerits of the candidature of Sri Naveen Kumar Reddy and found his candidature as opt and suitable for the following reasons:<br>The above candidate is loyal to the party and unwavering in taking forward the program of the leadership. His experience in the public life is commendable and he represents all sections of the Telangana society. Apart from being that he is educated and held several positions in the society.<br>The competent body has gone into the allegations on him and assessed the gravity of the cases and felt that these cases are bereft of any merit.<br>For the above reasons, the party came to the conclusion that Sri Naveen Kumar Reddy is the proper and appropriate candidate in the Bye- elections to Telangana Legislative Council from Mahabubnagar Local Authorities' constituency to represent the people and become responsible for the holistic development of the Telangana State. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | The reasons which are explained in para number two above are equally applicable to this answer as far as the desirability of the selection of Sri Naveen Kumar Reddy when compared with other aspirants without criminal antecedents. Besides that it is important to note here that the party has assessed various other aspirants who does not have any criminal cases on them are found they are nowhere near to the factors For which the party Sri Naveen Kumar Reddy selected. |

*In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of the Constituency.

Sd/- Signature of office bearer of the Political Party
Name : **SOMA BHARATH KUMAR**
Designation : **GENERAL SECRETARY**
Bharat Rashtra Samithi
Telangana Bhavan, Road No: 10,
Banjara Hills, Hyderabad-500034